ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించండి



ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ నరేందర్‌ముదిరాజ్

మణికొండ: పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని ఆదరించాలని మణికొండ మున్సిపల్ చైర్మన్ కె. నరేందర్‌ముదిరాజ్ కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని హుడా కాలనీలోని పార్కులో వాకర్స్, బ్యాడ్మింటన్ క్రీడాకారులను బుధవారం కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ గెలవాల్సిన ఆవశ్యకతను వివరించారు కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జితేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, అహ్మద్ షా ఖాన్ పాల్గొన్నారు.

దర్గాఖలీజ్‌ఖాన్‌లో..

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ దర్గాఖలీజ్‌ఖాన్‌లో ఏ–బ్లాక్ అధ్యక్షుడు డప్పు నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ బుధవారం ప్రచారాన్ని చేపట్టారు. కరపత్రాలు అందజేసి చేతి గుర్తుకు ఓటు వేసి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు తలారి చంద్రశేఖర్, శ్రీనాథ్‌రెడ్డి, అస్లాంబిన్ అబ్దుల్లా, నాయకులు గోపాల్‌ముదిరాజ్, సంగారెడ్డి, ఖాజాపాషా, నవీన్‌ముదిరాజ్, టింకురెడ్డి, సదానంద్, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రంజిత్‌రెడ్డితోనే చేవెళ్ల అభివృద్ధి

శంషాబాద్ రూరల్: కాంగ్రెస్‌తోనే చేవెళ్ల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఘాంసిమియాగూడ, మదన్‌పల్లి పాతతండా, గచ్చుబాయి తండాకు చెందిన పలువురు బీజేపీ, బీఆర్‌ఎస్ కార్యకర్తలు బుధవారం ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు దశలవారీగా ఖచ్చితంగా నెరవేరుస్తుందన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఉపసర్పంచ్ ఎండీ.ఇమ్రాన్, నాయకులు దశరథ్, ఖాజుబాయ్, సమీర్, దేశ్యానాయక్, సోము, రాజు, విగ్నేష్, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్, రాములునాయక్, సురేశ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం..

కొత్వాల్‌గూడలోని 16వ వార్డులో పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి సతీమణి సీతారెడ్డి నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తుకు ఓటు వేసి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జల్పల్లి నరేందర్, సంజయ్‌యాదవ్, లింగంయాదవ్, నీరటి నర్సింహ, ప్రవీణ్‌యాదవ్, నర్సింగ్‌రావు, ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో చేరిక

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి పలుగు చరువు మహేశ్ పలువురు యువతతో కలిసి సీఎం రేవంత్ సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, జాన్ పాల్ , మహేందర్‌రెడ్డి, విశాల్, మహేశ్, అరుమ్, బాబురావు, సురేశ్, ప్రశాంత్ , శాంతి కుమార్, కిశోర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ల్యాంకోహిల్స్‌లో సంగీతారెడ్డి ప్రచారం



ల్యాంకోహిల్స్‌లో ప్రచారం చేస్తున్న సంగీతారెడ్డి

మణికొండ: మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ల్యాంకోహిల్స్‌లో చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి సంగీతారెడ్డి బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నరేంద్రమోదీ మరోసారి ప్రధానిగా ఎన్నికై దేశాన్ని అన్ని రంగాల్లో శక్తివంతంగా, అగ్రగామిగా తీర్చి దిద్దాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. చేవెళ్లలో భారీ మెజార్టీతో గెలుపొందుతామనే ధీమాను ఆమె వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ల్యాంకోహిల్స్ వాసులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు

- జెండాను ఆవిష్కరించిన నాయకులు
- పాల్గొన్న కార్మికులు, ప్రజలు

మణికొండ: సీఐటీయూ ఆధ్వర్యంలో గండిపేట మండలపరిధిలో మేడే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో జెండాను ఎగరవేశారు. అనంతరం సీపీఎం సీనియర్ నాయకుడు ఎం.అశోక్, సీఐటీయూ మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో పెట్టుబడిదారులు, పాలకవర్గాల దోపిడి, మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో ఓడిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మున్సిపల్ రంగం అధ్యక్షుడు యాదగిరి, సుభాష్, జగన్, సురేశ్, నరేందర్, జనార్దన్‌రెడ్డి, మహిపాల్‌యాదవ్, హైమద్, వంశీ, బాల్‌రాజ్, బలరాం, అనిల్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరించిన సీపీఎం సీనియర్ నాయకుడు ఎం.అశోక్, సీఐటీయూ మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్‌కుమార్



నార్సింగి చౌరస్తాలో ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

నార్సింగి చౌరస్తాలో..

గండిపేట మండలం నార్సింగి చౌరస్తాతో పాటు ఇతర ప్రాంతాల్లో సీపీఐ కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్‌రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మల్లేశ్ ఏఐటీయూసీ జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్మిక దోపిడి తీవ్రమైందన్నారు. మోదీ ప్రభుత్వం కార్మికుడి సగటు వేతనం రూ. 178 ఉంటే సరిపోతుందని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఈ పదేళ్లలో కార్పొరేట్ శక్తుల ఆస్తులు నాలుగింతలకు పైగా పెరిగాయని ఆరోపించారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు శంకరయ్య, స్వామి, మహిపాల్, శ్రీను, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాల చెల్లింపులో విఫలం

మైలార్‌దేవ్‌పల్లి: కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడంలో విఫలమయ్యారని చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి సతీమణి సీతారెడ్డి పేర్కొన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని టీఎల్‌ఎం గార్డెన్‌లో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మే డే వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ తీసుకుంటామన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలంటే తెలంగాణలోని అన్ని ఎంపీ సీట్లు గెలవాలని, ఇందుకోసం కార్మికుల మద్దతు తప్పనిసరిగా ఉండాలని చేవెళ్లలో మరోసారి రంజిత్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని కార్మికులను కోరారు. కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి ఎన్నికల కో ఆర్డినేటర్ సామ ఇంద్రాపాల్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు ఎన్ ధనంజయ్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఆనంద్, అధ్యక్షుడు వై సాయిలు, సహాయ కార్యదర్శి ఏ రాజు, సీపీఐ నాయకులు జే ఆనంద్‌గౌడ్, నరసింహాయాదవ్, రాజ్ కుమార్, ఓం ప్రకాశ్, ఖాజా, ఆంజనేయులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ..

శంషాబాద్ రూరల్: సీఐటీయూ ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద, తొండుపల్లి, గొల్లపల్లి, నర్కూడ, పాల్మాకుల గ్రామాల్లో సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు నీరటి మల్లేశ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విక్రమ్‌కుమార్, డీవైఎఫ్ఐ మండలాధ్యక్షుడు పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రంజిత్ రెడ్డి సతీమణి సీతారెడ్డి



సమావేశానికి హాజరైన పారిశుధ్య కార్మికులు



శంషాబాద్‌లో ..

పట్టణంలో పోలీసు కవాతు



శంషాబాద్‌లో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

శంషాబాద్ రూరల్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆర్జీఐఏ పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో శంషాబాద్ పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఓటర్లు నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పోలీసులు కోరారు.

నూతన కార్యవర్గం

మణికొండ: కీర్తి రిచ్‌మండ్ విల్లాస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పి.ఇంద్రప్రకాశ్, ఉపాధ్యక్షుడిగా వై.మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్.అనిత, సంయుక్త కార్యదర్శిగా వి.అజయ్‌కుమార్, కోశాధికారిగా కిశోర్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా పి.సోమేశ్వరరావు, వివేకానందరెడ్డి, సీహెచ్. జీవన్‌రెడ్డి, కార్తీక్ రాచేరు, డాక్టర్ పి.రఘువరెడ్డి, తన్వీర్ ఫాతిమాను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించినందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇతర కాలనీలకు ఆదర్శంగా కీర్తిరిచ్‌మండ్ విల్లాస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పని చేస్తుందని తెలిపారు. పచ్చదనం, శుభ్రతకు తోడ్పాటును అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్లు

- నార్సింగిలో పెరిగిన హస్తం పార్టీ బలం
- అవిశ్వాసానికి లైన్ క్లియర్..!

మణికొండ: బీఆర్‌ఎస్‌కు చెందిన ముగ్గురు కౌన్సిలర్లు కాంగ్రెస్ గూటికి చేరారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట ఐదో వార్డు కౌన్సిలర్ జి.శివారెడ్డి, గండిపేటకు చెందిన 11వ వార్డు కౌన్సిలర్ గోపాల సునీతాగణేశ్, నార్సింగికి చెందిన 17వ వార్డు కౌన్సిలర్ కె. ఉషారాణి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.జ్ఞానేశ్వర్, రాష్ట్ర అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి కె. నరేందర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆయన నివాసంలో బుధవారం హస్తం పార్టీలో చేరారు.



కోకాపేట కౌన్సిలర్ శివారెడ్డికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం

పెరిగిన బలం..

నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్‌కు ఇప్పటివరకు ఆరుగురు సభ్యులు మాత్రమే ఉండగా ప్రస్తుతం మరో ముగ్గురు చేరడంతో వారి బలం 9కి పెరిగింది. మొత్తం 18 మంది సభ్యుల్లో 9 మంది కాంగ్రెస్‌కు ఉండగా, బీఆర్‌ఎస్ ఆరుగురు మాత్రమే మిగిలారు. బీజేపీకి ఇద్దరు సభ్యుల బలం ఉంది. ఇటీవల నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ డి.రేఖాయాదగిరి, వైస్ చైర్మన్ జి.వెంకటేశ్‌యాదవ్‌పై ఇచ్చిన అవిశ్వాసం లేఖలో ఏకంగా 12 మంది సభ్యులు సంతకాలు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ బలం 9 మందికి పెరగడం, బీజేపీకి చెందిన ఇద్దరితో పాటు మరో బీఆర్‌ఎస్ కౌన్సిలర్ పత్తి ప్రవీణ్‌కుమార్‌తో అవిశ్వాసానికి అవసరమైన 12 మంది సభ్యుల సంపూర్ణ బలం చేకూరింది. త్వరలోనే కలెక్టర్ అవిశ్వాసం సమావేశం తేదీని నిర్ణయించే అవకాశం ఉందని, ప్రస్తుత చైర్‌పర్సన్, వైస్ చైర్మెన్‌ను పదవీచ్యుతులను చేసి తీరతామని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నికల్లో ప్రజల మద్దతు బీఆర్‌ఎస్‌కే

మైలార్‌దేవ్‌పల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రజల మద్దతు బీఆర్‌ఎస్‌కే ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ, వాంబేకాలనీలో కార్యకర్తలతో కలిసి బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించిన బీఆర్‌ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రేమ్‌గౌడ్, గుమ్మడి కుమార్, రఘుయాదవ్, రమేశ్ ముదిరాజ్, బాస శ్రీనివాస్, గట్టయ్య, రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'చేవెళ్లలో కాసాని గెలుపు ఖాయం'

మణికొండ: చేవెళ్ల ఎంపీగా బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలుస్తారని ఆ పార్టీ గండిపేట మండల సమన్వయ కర్త, మాజీ ఎంపీపీ తలారి మల్లేశ్ ధీమా వ్యక్తం చేశారు. మణికొండ మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు బి. శ్రీరాములు ఆధ్వర్యంలో చిత్రపురి కాలనీ, మణికొండ గార్డన్ తదితర కాలనీల్లో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు సుపరిచితుడితో పాటు జడ్పీ చైర్మన్, ఎమ్మెల్సీగా కాసాని ఎన్నో సేవలు చేశారన్నారు. ఆయనను ఎంపీగా గెలిపించుకుంటే సమస్యల పరిష్కారానికి తన గొంతును పార్లమెంట్‌లో వినిపిస్తారన్నారు. ప్రచారంలో మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు పి.శైలజ, బి. కావ్యశ్రీరాములు, నాయకులు బషీర్, నీలేశ్ ప్రసాద్, జయరాజ్, నర్సింగ్‌రావు, లక్ష్మీశ్రీ, సరోజిని, విజయలక్ష్మి, కుమార్, ఆరీఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



వాంబేకాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

కృషి విజ్ఞాన, ఏరువాక కేంద్రాల కృషి అభినందనీయం



ఏజీవర్సిటీ: రైతుల ముంగిటకు ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానాన్ని తీసుకెళ్లేందుకు కృషి విజ్ఞాన కేంద్రాలు, ఏరువాక కేంద్రాలు చేస్తున్న కృషి అభినందనీయమని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ రఘురామిరెడ్డి అన్నారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మూడు రోజుల పాటు నిర్వహించే విస్తరణ విభాగం, రాష్ట్ర స్థాయి సాంకేతిక కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలకు అనుగుణమైన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందించేందుకు విస్తరణ శాస్త్రవేత్తలు ప్రత్యేక చొరవ తీసుకుని సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు. అంతకుముందు 2024–25 సంవత్సరానికి సంబంధించిన టెక్నికల్ రిపోర్టును విస్తరణ సంచాలకులు డాక్టర్ వి సుధారాణి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందించారు. అలాగే విస్తరణ కేంద్రాల ద్వారా చేపడుతున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను ఆమె వివరించారు. అలాగే 2024–25 వార్షిక సంవత్సరంలో ఉద్యోగ విరమణ పొందనున్న శాస్త్రవేత్తలను ఆయన సన్మానించారు.

పట్టుదలతో చదివితే లక్ష్య సాధన



10 జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

బండ్లగూడ: కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. పదో తరగతి ఫలితాల్లో బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అత్యధికంగా ఐదు 10/10 జీపీఏలు సాధించిన కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్ విద్యార్థులు ఎం.అనిత, జి.దీక్షిత, సి.సుదేష్ణ, ఈ.తనిష్క, పి.వర్షితను బుధవారం ఆయన అభినందించారు. అలాగే పాఠశాల డైరెక్టర్ కె.లక్ష్మణ్‌గౌడ్ ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెరుగైన విద్యనందించడంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఎప్పుడు ముందుంటుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులకు సహకరించి ప్రోత్సహించిన పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.అరుణ, కె.సుహాసినిగౌడ్, ఉపాధ్యాయుల బృందాన్ని ఆయన అభినందించారు.

డాక్టరేట్ ప్రదానం

మణికొండ: గండిపేటలోని సీబీఐటీ కళాశాల స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ సహాయ ప్రొఫెసర్ ఎస్. తులసీరామ్‌కు వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. గ్రామీణ మార్కెట్‌లో డిజిటల్ చెల్లింపుల విధానంపై ఆయన అధ్యయనం చేసి విజయవంతంగా నిర్వహించారు. కేయూలోని కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు మార్గదర్శకత్వంలో ఈ ప్రాజెక్టును అందజేశారు. సీబీఐటీ ప్రిన్సిపాల్ సీవీ నరసింహులు, కేయూ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్, అధ్యాపకులు బుధవారం కాలేజీలో ఆయనను అభినందించారు.

'ఉద్యమకారులకు గుర్తింపు లేదు'

మైలార్‌దేవ్‌పల్లి: బీఆర్‌ఎస్‌లో ఉద్యమకారులకు సరైన గుర్తింపు లేదని, అందుకే కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్‌ఎస్ నాయకుడు సరికొండ వెంకటేశ్ అన్నారు. బీఆర్‌ఎస్ ముఖ్యనాయకులతో కలిసి బుధవారం పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్‌లో పదేళ్లుగా అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ బడా నాయకులు తగిన గుర్తింపు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో తన మిత్ర బృందంతో కలిసి కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలిపారు.

కార్మికులతో సమావేశం

అత్తాపూర్ : అత్తాపూర్‌లోని పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, పార్టీ కార్యదర్శి మంగళారం గోవర్ధన్ రెడ్డి స్థానిక నాయకులు, కార్మికులతో బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మిక సంస్థలను ఏర్పాటు చేసి కోట్లాది మంది కార్మికుల హక్కుల కోసం పోరాడిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. భాస్కర్, రాము, సిరాజుద్దీన్‌గౌస్, బాబర్, మల్లేశ్, ప్రవీణ్, రవీందర్, ముత్యాలు, నరేందర్ యాదవ్ పాల్గొన్నారు.